


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 22 ఫిబ్రవరి 2025 4 పేజీలు




### ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహణకు
# పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
- బ్యాలెట్ బాక్సుల తరలింపునకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- కలెక్టర్లతో వీ.సీ ద్వారా సమీక్ష జరిపిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి




**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాలతో కూడిన కరీంనగర్ శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ ప్రక్రియను నిజామాబాద్ జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తదితరులు సమీకృత జిల్లా సముదాయాల కార్యాలయం వీ.సీ హాల్ నుంచి పాల్గొన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల



పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు బ్యాలెట్ బాక్సుల తరలింపు, పోస్టల్ బ్యాలెట్, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో వసతులు, పోలీసు బందోబస్తు, ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ (వివరాలు 2లో)

### ప్రతిరోజు పారిశుద్ధ్య
# కార్యక్రమాలు కొనసాగించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్టణ పరిధిలోని అన్ని వార్డులలో కలిపి జిల్లా కేంద్రంలో నిరంతరంగా పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వన్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పలు వార్డులలో ఆయన పర్యటించారు. పట్టణంలోని రామారెడ్డి బైపాస్ ప్రాంతంలో జిల్లా కలెక్టర్ పర్యటించి మున్సిపల్ కార్మికులు చేస్తున్న పనితీరును గమనించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటా చెత్త సేకరణ ప్రతిరోజు నిర్వహిస్తే వీధుల్లో గృహిణులు చెత్త వేయరని ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్తలను సేకరించాలని ఆయన అన్నారు. రోడ్లపై వేయకుండా చెత్త బుట్టలోని వేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. మున్సిపల్ ఆధీనంలో ఉన్న ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా ఆయా వార్డులలో మున్సిపల్ అధికారులు పర్యటించి మున్సిపల్ స్థలాలను గుర్తించాలని తెలిపారు. ప్రతి ఇంటి నుండి చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని సిగ్రీవేషన్ చేయాలనితెలిపారు.దుకాణ సముదాయాల్లో చిత్తను ప్రతిరోజు సేకరించాలని రోడ్డుపై చెత్త వేసే వారికి మొదట అవగాహన కల్పించాలని ఆ తదుపరి కూడా చెత్త రోడ్లపై వేస్తే మున్సిపల్ ఆక్ట్ ప్రకారం



చర్యలు తీసుకోవాలని తెలిపారు రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించాలని తెలిపారు దోమల వ్యాప్తి చెందకుండా చూడాలని ఆదేశించారు మున్సిపల్ టాక్సు వసూలు చేయాలని ఏరియాతో సహా వసూలు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డితో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాల్ రెడ్డి, డి ఈ వేణుగోపాల్, ఏఈ శంకర్ సానిట్టరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

### మారుమూల గ్రామాలలో వేసవికాలంలో
# తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డిజిల్లాలోని మారుమూల గ్రామాలు వచ్చే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయ ఛాంబర్ లో మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే వేసవి కాలం ను దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామాల్లోని నీటి వనరులను మరమ్మత్తులు చేసి వాడుకలోకి తీసుకురావాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ఆయా గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను శుభ్రమైన స్థితిలో సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు సత్వరమే గుర్తించి గ్రామ పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు అరికట్టాలని ఆదేశాలు జారీచేయడం జరిగిందని తెలిపారు. ప్రతీ మండలంలో లేకేజీలను ఆర్కట్ట డానికి తగిన సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలనీ తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా నీటి వృధాను అరికట్టాలని ప్రజలకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినపుడు గ్రామ పంచాయతీ ఇతర వనరులను వినియోగించుకోవాలని తెలిపారు. మండల అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీర్లు సమన్వయంతో పనిచేస్తూ వేసవి కాలంలో నీటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంచినీటి సరఫరాలో సమస్యలు తలెత్తినపుడు టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 4007 కు తెలియజేయాలని



అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ నిజామాబాద్ సర్కిల్ ఎస్ఈ కే.రాజేంద్ర కుమార్, బాన్సువాడ ఆర్మూర్ మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ లు స్వప్న, నరేష్, మిషన్ భగీరథ కామారెడ్డి ఇంట్రా ఈఈ డి.రమేష్‌లు తదితరులుపాల్గొన్నారు.

### పట్టభద్రులు అంత ఏకం అయ్యి
# కాంగ్రెస్ చీకటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

- అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఓల్డ్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా లిఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి గెలిచినాక రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు గాలికి వదిలి రిటైర్డ్ బినిఫిట్స్ కూడా సరిగా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని మండిపడ్డారు.ఒకవైపు నిరుద్యోగతతో  యువత ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్లకు పరిమితం అవుతుంటే మరో వైపు రిటైర్మెంట్ కాల పరిమితి పెంచుతు ఉద్యోగులపైన భారం పెంచుతుందన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. 317 జీవోతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతుంటే ఉద్యోగుల పక్షాన 317 జీవోకు వ్యతిరేకంగా బిజెపి ఉద్యమం చేపడితే అరెస్టులు, లాఠీ ఛార్జ్ లు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. 6వేల కోట్ల పైచిలుకు ఫీ రేంబర్స్మెంట్ బకాయిల కారణంగా నేడు పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేసారు.కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అనేక హామీలు,గ్యారంటీలు, డిక్లరేషన్లు ఇచ్చి ఒక్కటి కూడా అమలుచేయకుండా యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు, ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు ఏమైపోయాయి అని ప్రశ్నించారు, నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇచ్చాకే పట్టభద్రులను ఓటు అడగాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ చీకటి పాలనకు బుద్ధి చెప్పాలంటే మేధావులు అంత ఏకం కావాలని ప్రశ్నించే గొంతుకులైన పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి అంజిరెడ్డికి, ఉపాధ్యాయ ఎమ్మెల్సి అభ్యర్థి మల్కా కొమురయ్య కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, సెక్రటరీ భోజగౌడ్, ట్రెజరర్ ఆశయ్య, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత జిల్లాల కలెక్టర్లకు కీలక సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులతో మాట్లాడుతూ, ఈ.సీ మార్గద ర్శకాల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సదుపాయాలను సరిచూసుకోవాలని అన్నారు. షామియానాలు, తాగునీరు, వీల్ చైర్ వంటి వసతులతో పాటు, ప్రతి పోలింగ్ స్టేషన్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ ఏర్పాట్లపై చేపట్టిన చర్యల గురించి రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, సైలెన్స్ పీరియడ్‌లో పాటించాల్సిన నిబంధనలు అమలయ్యేలా చూడాలన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ కరీంనగర్‌లోని రిసెప్షన్ సెంటర్‌కు తరలించాలని సూచించారు. బ్యాలెట్ పత్రాలు దెబ్బతినకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బ్యాలెట్ బాక్సులను, మెటీరియల్‌ను పీ.ఓ, ఏ.పీ.ఓలు తమ వెంట కరీంనగర్ రిసెప్షన్ సెంటర్ కు చేర్చాల్సి ఉంటుందని, వారితో పాటు సూక్ష్మ పరిశీలకులు కూడా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బ్యాలెట్ బాక్సుల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని, పోలీసు బందోబస్తు మధ్యన వాటిని తరలించాలని, సెక్టోరల్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, ఓటింగ్ పూర్తి పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేవిధంగా జాగరూకతతో విధులు నిర్వహించాలని హితవు పలికారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ జరపాలని, ఆయా పోలింగ్ కేంద్రాలలో కొనసాగే ఓటింగ్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని అన్నారు. పోలింగ్ ముగిసిన మీదట సాధ్యమైనంత త్వరగా బ్యాలెట్ బాక్సులను కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, అదనపు డీసీపీ కె.రామచంద్రారావు, ఏ.సీ.పీ రాజవెంకటరెడ్డి, డీటీడబ్ల్యుఓ నాగూరావు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పగడ్బందీగా నిర్వహించాలి

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీలు

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**



మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజక వర్గాల ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్, ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్లు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ జారీ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు, వెబ్ కాస్టింగ్, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు.ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 54 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సి.ఈ. ఓ. ఆదేశించిన మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## చిరుత పులి దాడిలో లేగ దూడలు మృతి

**సూర్య- నవీపేట్**



రాష్ట్రంలో చిరుత పులుల సంచారం పెరుగుతుంది ముఖ్యంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో చిరుత పులులు జనవాసాలలోకి వస్తున్నాయి. తాజాగా గురువారం రాత్రి అబ్బాపూర్ (ఎం) గ్రామంలో రెండు లేగ దూడలపై దాడి చేయడంతో మృత్యువాత పడ్డాయి. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ జరిపి చిరుత పులి దాడి చేసిందని నిర్ధారించడంతో గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. బోను ఏర్పాటు చేయాలని బాధితుడు అబ్బన్న ను ఆదుకోవాలని అటవీశాఖ అధికారులను కోరారు. అనంతరం పశు వైద్యాధికారి నరేందర్ పంచనామ నిర్వహించారు. గతంలో జగ్గారావు ఫారం వద్ద లారీ ఢీకొనడంతో చిరుత అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. అటవీ శాఖ నార్త్ రేంజ్ అధికారి సంజయ్ మాట్లాడుతూ. చిరుత పులి దాడి వల్లే లేగ దూడలు మృతి చెందాయని, ఉన్నతాధికారుల అనుమతి తీసుకొని బోను ఏర్పాటు చేస్తామని, నష్టపరిహారాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని, పులి సంచారం నేపథ్యంలో ప్రజలు అత్యవసర పనులు ఉంటే తప్ప రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్ళకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ జహూర్, పంచాయతీ కార్యదర్శి సునీత, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాన్ని ప్రారంభించిన మాజీ సర్పంచ్ తునికి వేణు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రం లోని పాత హరిజనవాడలో గతంలో కాలనీ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం మాజీ సర్పంచ్ తునికి వేణు బద్ది పోచమ్మ, ముత్యాలమ్మ ఆలయాన్ని తన సొంత నిధులతో నిర్మించారు. కాగా శుక్రవారం ఆలయాన్ని మాజీ సర్పంచ్ తునికి వేణు- ఉషా దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గ్రామ దేవతలైన ముత్యాలమ్మ, బద్ది పోచమ్మ ఆలయాలను గతంలో ఇచ్చిన మాట ప్రకారం నిర్మించి, ఆలయంలో ఉత్సవమూర్తులను ఏర్పాటు చేయించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు అధ్యక్షుడు బొండ్ల రామచంద్రం, సిద్ది రామేశ్వర ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు అందె మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సరస్వతి ప్రభాకర్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అంబల్ల మల్లేశం, మాజీ వార్డు సభ్యుడు సత్తూరి బాలరాజు, కుల సంఘ సభ్యులు జంగం శ్రీనివాస్, జంగం ప్రభాకర్, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సూచనలు అందించారు.ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు,రికార్డులు నిర్వహణ అంశాలపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ముత్తేన్న,ఎంపీడీవో లక్ష్మారెడ్డి,ఎంపీఓ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ సయ్యద్ అజ్మల్ నైమన్,ఆయుష్ మెడికల్ అధికారిణి వరలక్ష్మి,కార్యదర్శి రాకేష్,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని కొండాపూర్, ముంబాజిపేట్ గ్రామాల్లో శుక్రవారం ఎంపీడీవో నరేష్ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా కంచుమహల్ గ్రామంలో షెడ్యూల్ కులాల ల్యాండ్ లెవెలింగ్ పనులు, ముంబాజిపేట్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలు చేపడుతున్న పొలాలకు వెళ్లే ఫార్మేషన్ రోడ్డును ఆయన పరిశీలించారు.ఉపాధిహామీ పనుల్లో ఎంతమంది కూలీలు పాల్గొన్నారని హాజరు రిజిస్టర్ చూశారు.అనంతరం ఆయన కూలీలతో మాట్లాడారు వీరి వెంట ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు సాయాగౌడ్ ఉపాధి కూలీలు ఉన్నారు.

## ఒకరికి మూడు నెలల జైలు శిక్ష

**సూర్య రెంజల్**

దాడి చేసిన ఘటనలో ఒకరికి మూడు నెలల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. వివరాల్లోకి వెళ్తే రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామానికి చెందిన తాడెం శంకర్ పై దాడికి పాల్పడినటువంటి పోచారం గ్రామానికి చెందిన ఆనందాస్ బాబు అనే వ్యక్తి బాధితుడు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి కోర్టు హాజరు పరచగా చార్జిషీట్ వేయగా బోధన్ కోర్టు అదనపు ప్రథమ శ్రేణి జుడిషియల్ న్యాయమూర్తి ఆనందస్ బాబుకు పదివేల రూపాయల జరిమాలతో పాటు మూడు నెలల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## పంట పొలాలను పరిశీలిన

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలం పల్లికొండ గ్రామంలో కెవికె రుద్రూరు శాస్త్రవేత్తల బృందం పర్యటించారు. గ్రామంలోని రైతుల అభ్యార్ధన మేరకు పంట పొలాలను శాస్త్రవేత్తల బృందం పరిశీలిం చారు. శాస్త్రవేత్తలు డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ రాజ్ కుమార్, శ్వేత, స్వప్న, మండల వ్యవసాయ అధికారి లావణ్య, ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

## వసతి గృహాన్ని తనిఖీ చేసిన తాహసిల్దార్

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని తహసిల్దార్ శ్రవణ్ కుమార్ తనిఖీ చేపట్టారు. శుక్రవారం వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్నటువంటి పోషక ఆహార పదార్థాలను మరియు సరుకులను ఆయన పరిశీలించారు. విద్యార్థినిలకు నాణ్యమైనటువంటి భోజనాన్ని అందజేయాలని సూచించారు. మరుగుదొడ్లు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు సంబంధించిన మెనూ, హాజరు పట్టికను తనిఖీ చేశారు. ఆయన వెంట జూనియర్ అసిస్టెంట్ గౌతమ్, వసతి గృహ వార్డెన్, సిబ్బంది తదితరులున్నారు.

## వ్యవసాయ మార్కెట్ ముసాయిదాలు వెనక్కి తీసుకోవాలి

**సూర్య- నవీపేట్**



వ్యవసాయ మార్కెట్ జాతీయ విధానం ముసా యిదాను వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ ముసాయిదాను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని రైతుల నిరసన యాత్రను మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ విధాన ఫ్రేమ్ వర్క్ పై స్పష్టమైన వైఖరి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చారిత్రాత్మక రైతు ఉద్యమం తరువాత కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్న మూడు నల్ల చట్టాలను కొత్త వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదాతో ఇప్పుడు తీసుకొస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర అసెంబ్లీలో ఈ విధానానికి వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించి ప్రధానమంత్రికి సమర్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భూమన్న, జిల్లా నాయకులు శ్రీనివాస్, మండల కార్యదర్శి దేవేందర్ సింగ్, గోగోల ఎర్ర సాయిలు, ఇడగొట్టి సాయిలు, గంగారం, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

# చిట్టాపూర్ లో శతక ధారణ,పద్యపఠనం

**సూర్య బాల్కొండ**

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు పద్య పఠన పోటీలు, తెలుగువాణి శతక ధారణ సభ నిర్వహించనైనది.ప్రముఖ కవి, అష్టావధాని డాక్టర్ గణపతి అశోక శర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు పద్య కవితా విశారద బిరుదా ంకితులు తల్లా వజల మహేష్ బాబు రచించిన తెలుగు వాణి శతకములోని 108 నీతి పద్యాల ను వరుస క్రమం తప్పకుండ, చూడకుండ కంఠత పద్యాలను చాందిని, వినీత, భవిష్య,




లాస్య శ్రీ, శరత్ చంద్ర ఆలపించారు. అనంతరం జరిగిన పద్యపఠన పోటీలలో పాడిన పద్యం పాడకుండా 22 మంది విద్యార్థులు 42 ఆవృతాలలో 315 పద్యాలు కంఠత అప్పజెప్పారు. ఈ పోటీలో ఉన్నతస్థాయి లో చాందిని, శరత్ చంద్ర, లాస్య శ్రీ,ప్రాథమికోన్నత స్థాయిలో శ్రీనిధి, సుష్మ శ్రీ, వైద్రితి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. భావన, చరణ శ్రీ ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ గణపతి అశోక శర్మ పద్య, శ్లోక పఠనముతో ఆశువుగా పద్యాలు చెబుతూ మాతృభాషా విశిష్టతను వివరించారు. కార్యక్రమ సభాధ్యక్షులు,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,సుదర్శన్, నర్సారెడ్డి, భృగు మహర్షి, రామారెడ్డి, శ్రీనివాస్, పద్మ, తెలుగు భాషోపాధ్యాయులు రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# రక్తదానంతో ఆదర్శంగా జమీల్ హైమద్

### - 28వ సారి రక్తదానం చేయడం అభినందనీయం

### - ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న శిల్ప (24) కి బి పాజిటివ్ రక్తం అవసరం కావాలని వారి కుటుంబ సభ్యులు సంప్రదిం చడంతో వారికి కావలసిన రక్తాన్ని కామారెడ్డి రక్తదాతన సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ 28 వ సారి ప్రభుత్వ వైద్యశాల లోని రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేయడం జరిగి ంది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి సమాజంలో కొందరూ ప్రభుత్వ



ఉపాధ్యాయులు సంఘాల ముసుగులో పాఠశాలలకు వెళ్లకుండా,రియల్ ఎస్టేట్ వ్యాపారాలు,ప్రైవేటు కోచింగ్ సెంటర్లు నిర్వహి స్తూ సమాజంలో చెడ్డ పేరు తీసుకు వస్తుం టే,జమీల్ హైమద్ మాత్రం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉండి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడమే కాకుండా,తలసేమియా చిన్నారులకు మెగా రక్తదాన శిబిరా లను విజయవంతం చేస్తూ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపా దించుకొని ఉపాధ్యాయ లోకానికే ఆద ర్శంగా నిలిచాడని అన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు సాదిక్ అలీ, సంతోష్,టెక్నీషియన్ అమర్ లు పాల్గొనడం జరి గింది.

## ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి గెలిపే లక్ష్యంగా ప్రచారం

**సూర్య బిచ్కుంద**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో జోరుగా కొనసాగు తున్న ఎమ్మెల్సీ ప్రచారం బిచ్కుంద మండలం లో వాజిద్నగర్, గుండె నమల్లీ గ్రామాల్లో ప్రచారం చేయ డం జరిగింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటువంటి నరేందర్ రెడ్డిని మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని



పట్టబద్రుల ఓటర్లను కోరడం జరిగింది. పట్టభద్రులతో ఎలక్షన్ గురించి, అభివృద్ధి చెందుతున్న పథకాల దృష్ట్యా చర్చించడం జరిగింది. ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి పి సి సీ డెలిగేటు విట్టల్ రెడ్డి కాగ్రెస్ మండల అధ్యక్షులు దర్పల్ గంగాధర్, ఉపాధ్యక్షులు రవి పటేల్, ఎ ఎం సి డైరెక్టర్ సాయిని అశోక్, మాజీ సర్పంచ్ రామరెడ్డి మరియు వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో కెరియర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు

**సూర్య బిచ్కుంద**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఎ) నందు తృతీయ సంవత్సర విద్యార్థిని, విద్యార్థులకు డిగ్రీ అనంతరం ఎంచుకునే అంశంపై ప్రముఖ కెరియర్ గైడెన్స్ వక్త బి. శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్



చే కళాశాల ఐ క్యు ఏసి, ప్లేస్మెంట్ విభాగం వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ కె. అశోక్ తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నైపుణ్యాలను పెంచుకునే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని కళాశాల ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్ బాబు, ప్లేస్మెంట్ సెల్ డా.టి.అశోక్ రావు, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నిధులు విడుదల చేయాలని వినతి పత్రం అందజేత

**సూర్యరాజంపేట**

రాజంపేట మండలంలోని గ్రామ పంచాయతీ లకు పెండింగ్ లో ఉన్న నిధులు విడుదల చేయాలని రాజంపేట ఎంపిడిఓ రాజేశంకు పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం



అందించారు. పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ పాలక వర్గం పదవి కాలం ముగిసిన నుండి పంచాయతీల నిర్వహణ భారం తమపై పడుతుందని గ్రామాలలో పారిశుధ్య పనులు, ట్రాక్టర్ నిర్వహణ త్రాగు నీటి నిధులు లేక అప్పులు చేస్తూ పంచాయతీ నిర్వహణ చేయాల్సి వస్తుందని వాపోయారు. వేసవి కాలం త్రాగు నీటి సమస్యలు ఉన్నందున ఇకనైన నిధులు మంజూరు చేయగలరని కోరారు.

# కోనేరు పున:నిర్మాణానికి విరాళం

**సూర్య- నవీపేట్**

మండలంలో గల నాళేశ్వర్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న కోనేరు పూన:నిర్మాణ పను లకు పేర్కిట్ గ్రామానికి చెందిన ముని పల్లి శివ తన వంతు గా 21116 రూపాయలను సంజీవ్ చేతుల మీదుగా గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులకు శు క్రవారం అందజేయడం జరిగింది. అమెరికాలో ఉంటున్నా శివ తనవం



తుగా కోనేరు పున:నిర్మా ణానికి విరా ళాన్ని ఆందించినందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బినోల చైర్మన్ మగ్గరి హన్మండ్లు గ్రామ అభివృద్ధి కమిటీ తరపున ప్రత్యేక దన్యా వాదాలు తెలిపారు ఈ కార్యక్ర మంలో కమిటి సభ్యులు శ్యామ్, రాజు, రాజేందర్, గంగాధర్, ఏర్రన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**సూర్య- బిక్కనూర్**

విద్యార్థులు వ్యాధుల నిరోధానికి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వైద్యురాలు దివ్య విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక బిసి బాలుర వసతి గృహంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమున్న విద్యార్థులకు ఉచి



తంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి ప్రారంభమైనందున స్వచ్ఛమైన నీటిని త్రాగాలని, చేతులను శుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలని, ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారిని సునీత, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆశా కార్యకర్త లావణ్య, ఏఎన్ఎం శ్యామల, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## వ్యవసాయ కార్మిక సంఘ సమావేశాన్ని జయప్రదం చేయాలి

**సూర్య- బిక్కనూర్**



వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా సమావేశం ఈనెల 24వ తేదీ సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, సంఘ కార్యదర్శి కొత్త నరసింహులు చెప్పారు. శుక్రవారం మండలంలోని జంగంపల్లిలో ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు,సహాయ కార్యదర్శి పద్మ హాజ రవుతారని, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు

## నిరుపేద విద్యార్థినికి పుస్తకాల వితరణ

**సూర్య- బిక్కనూర్**

పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పురం రాజమౌళి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. మండలంలోని అంతంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చైతన్య నగర్ లో నివాసం ఉంటున్న నిరు పేద యువతి అయిన వైష్ణవి డిగ్రీ



మొదటి సంవత్సరం చదువుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న విష యం తెలుసుకొని ఆమె చదువుకు అవసరమైన పుస్తకాలను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుం బాలను ఆదుకునేందుకు తనవంతుగా కృషి చేస్తానని, ప్రతి ఒక్కరూ నిరు పేద యువతను ఆదుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పురం రాజ మౌళిని విద్యార్థిని వైష్ణవి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు

## మండలంలో జోరందుకున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**సూర్య, లింగంపేట్**

లింగంపేట్ మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరు అందు కుంది.శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టభద్రులు, ఉపాధ్యా యుల వద్దకు వెళ్లి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకా లను



గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయులకు వివరించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి 55 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు, టీపీసీసీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్,టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, మం డల యూత్ అధ్యక్షులు సుప్పాల రాజు, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య, కాంగ్రెస్ నాయకులు కౌడ రవి,కాసిం,శివలాల్, తదిత రులు పాల్గొన్నారు.

# కూతురు కన్యాదానంలో తండ్రికి గుండెపోటు

## - కాళ్లు కడిగి కన్యాదానం చేస్తున్న తరుణంలో గుండె పోటుకు గురైన తండ్రి

## - కామారెడ్డిలో కూతురు పెళ్లి లో విషాదం

**సూర్య కామారెడ్డి,**

కూతురు పెళ్లి కోసం ఎంతో హడావిడిగా పనులు చేసిన తండ్రి పెళ్లి పీటలపై ఉన్న కూతురు అల్లుడు ఒక్కటవుతున్న శుభ సందర్భంలో కూతురు అల్లుని కాళ్లు కడిగి కన్యాదానం చేసి అక్షంతలు వేసి ఆశీర్వదించే లోపే ఆ తండ్రికి అకాల మృత్యు వు గుండెపోటుతో కాటేసింది. పెళ్లి మండపంలోని గుండెపోటు రావడంతో కింద పడి పోవడంతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి బంధువులు కుటుంబ సభ్యు లు తరలించారు. స్థానికులు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన కొడిక్యాల బాలచంద్రం (56) కామారెడ్డిలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో కుటుంబ సభ్యులతో కలిసి గత కొన్నేళ్లుగా నివాసం ఉంటున్నారు. కామారెడ్డి గాంధీ గంజిలో కొన్ని సంవత్సరాలపాటు మునిముగా పనిచేశాడు. బాలచంద్రంకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె పేరు కనకమాలక్ష్మి చిన్న కుమార్తె పేరు మహాలక్ష్మి ఇద్దరు కూడా ప్రపంచ మెమొరీ లో టాప్ గా నిలిచి పలు అవార్డులు అందుకున్నారు. సామాన్య కుటుంబానికి చెందిన బాలచంద్రం పెద్ద కూతురు కనక మహాలక్ష్మి వివాహం శుక్రవారం దోమకొండ బైపాస్ చౌరస్తాలోని ఇంద్రప్రస్థా లో నిర్వహించగా కూతురు కాళ్లు కడిగి కన్యాదానం పూర్తి కాగానే అక్షంతలు వేసి ఆశీర్వదిం చాడు. అంతలోనే గుండెపోటు రావడంతో కళ్యాణ మండపంలో నే కుప్ప కూలిపోయాడు. వెంటనే బాలచంద్రం స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి వైద్యులు పరీక్షించలోగే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. కూతురు పెళ్లి చేస్తూ ఎంతో హడావుడిలో ఉన్న బాల్ చంద్రం కూతురు పెళ్లి చేసుకొని అత్తారింటికి వెళ్ళకముందే గుండెపోటుతో పెళ్లి మండపంలోని



కుప్పకూలి ఆసుపత్రికి తీసుకెళ్లే వరకే మృతి చెందడం పలువురిని బంధువులను కుటుంబ సభ్యులను కలిచివేసింది. ఈ ఘటన కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది.

# పట్టుబద్రుల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## - మాజీ ఎంపీపీ రఘు

**సూర్య. బీర్కూర్.**



బీర్కూరు మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ రఘు ఆధ్వర్యంలో పట్టభ ద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని బీర్కూరు పట్టణ కేంద్రంలో ప్రచారం నిర్వహి ంచారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిం చారు. ఆయన వెంట మాజీ కో ఆప్షన్ సభ్యులు అరీఫ్ కాంగ్రెస్ నాయ కులు కిరణ్, రాజు కొరిమేరఘు, సంతోష్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాలతో

## - ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డి మండలంలోని అల్మాజీపూర్ ,మల్కపూర్ గ్రామాలలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో గ్రాడ్యు యేట్స్ సంతోష్ , అరుణ్ గౌడ్, దత్తు, నరేష్ షేఫియొద్దీన్ పలువురు ఓటర్ల గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి (అల్ఫోర్స్) వూట్కూరి నరేందర్ రెడ్డి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఆయనతో పాటు మాజీ జెడ్పిటిసి సామెల్, ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, అల్మాజీ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ దత్తు, బిక్కనూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ గోనె శ్రీకాంత్, వెల్లుట్ల సంతోష్ కుమార్ తదితరలున్నారు..

# ఎమ్మెల్సి అభ్యర్థులను గెలిపించండి. అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య-మోపాల్**



నిజామాబాద్ అర్బన్ బీజేపీ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ గుప్తా,ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిం చాలని కోరారు. శుక్రవారం ఆయన నగరంలోని నాగారం రాజారాం స్టేడియం, తిలక్ గార్డెన్‌లో వాకర్స్‌ను కలిసి ప్రచారం చేశారు. బీజేపీ అభ్యర్థులు కొమురయ్య, అంజిరెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు.

# అక్కాపూర్ గ్రామంలో సీసీ కెమెరాలు అవగాహన కార్యక్రమం

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలోని మా చారెడ్డి మండలంలో అక్కాపూర్ గ్రామంలో సీసీ కెమెరాల గురించి శుక్రవారం రోజున పోలీసులు ప్రత్యేక అవగా హన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అక్కాపూర్ గ్రామ పెద్దలు మరియు ప్రజలు తమ వంతుగా తమ విలేజ్లో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి డబ్బులను అందజేయడం జరిగినది. త్వరలోనే ఇట్టి డబ్బులతో అక్కాపూర్ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా మాచారెడ్డిఎస్సై మాట్లాడుతూ పాల్వంచ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా అన్ని గ్రామాలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి ఎస్సై మరియు పోలీసు సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన నల్ల పోచమ్మ ప్రతిష్ట మహోత్సవం

**బాన్సువాడ.**



బాన్సువాడ డివిజన్ కేంద్రంలోని బేతాళ స్వామి కాలనీలో గల బేతా స్వామి ఆవరణలో నల్ల పోచమ్మ ఆలయ ప్రతిష్ట మహోత్సవం వైభవ ంగా ప్రారంభమైంది మూడు రోజుల పాటు ఆలయ ప్రతిష్ట మహోత్సవం ఉండగా మొదటి రోజు ఉదయం పుణ్యా వచనం గణపతి హోమం బాన్సువాడ ప్రధాన పూజారి జపాల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆగస్ట శాస్త్రి నేతృత్వంలో ప్రారంభించారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. మొదటి రోజు అన్న దాతగా అచ్చుకట్ల జీవన్ నిలిచారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు హనుమంతరావు ఆలయ కమిటీ సభ్యులు రమేష్, బాలకృష్ణ. బసవరాజ్, గాజుల రాజులు,రవి. కట్టేలహనుమాన్లు. విట్టల్, చందుర్ నారాయణ, కాంగ్రెస్ నాయకులు అంజిరెడ్డి దుర్గామాత ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల రాజు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పెద్దమ్మ ఆలయంలో చండీహోమం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలో గల పెద్దమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మూడో రోజు స్థానిక పురోహితుడు ప్రకాష్ జోషి ఆధ్వర్యంలో చండీ హోమం ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాగణపతి పూజ, పంచామృతాభిషేకాలు, లలితా సహస్ర నామార్చన పారాయణం, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు.

# మిషన్ భగీరథ

## క్వాలిటీ కంట్రోల్ డి.ఈ రాజంపేట లో పర్యటన

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలో ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో మిషన్ భగీరథ క్వాలిటీ కంట్రోల్ డి ఈ వెంకటేష్ పర్యటిం చారు. గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు వాటర్ ట్యాంకుల శుభ్రత బ్లీచింగ్ పౌడర్ ఎలా వాడుతున్నారు లీకేజీలు ఉంటే వెంటనే పూర్తి చేయా లని సంబంధిత శాఖ సిబ్బందికి ఆదేశించారు మిషన్ భగీరథ పంప్ హౌస్ ల వద్ద సూపర్వైజర్ల అబ్జర్వేషన్ చేస్తూ నీటిని పొదుపుగా వాడే విధంగా చూడాలని నూతన గృహాలకు భగీరథ నీరు అందించాలని ఎవరైనా నూతన గృహదారులు దరఖాస్తులు చేసుకుంటే వారికి అనుమతులు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ క్వాలిటీ కంట్రోల్ ఏఈ సత్యనారాయణ మిషన్ భగీరథ ఏఈ రజిత పంచా యతీ కార్యదర్శి చంద్రశేఖర్ తో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..

# ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి గెలిపే లక్ష్యంగా

**బిచ్కుంద సూర్య**



కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో జోరుగా కొనసాగుతున్న ఎమ్మెల్సీ ప్రచారం బిచ్కుంద మండలం లో వాజిద్నగర్, గుండెనమల్లీ గ్రామాల్లో ప్రచారం చేయడం జరిగింది. పట్టభ ద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటువంటి నరేందర్ రెడ్డి గారిని మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టబద్రుల ఓటర్లను కోరడం జరిగి ంది. పట్టభద్రులతో ఎలక్షన్ గురించి మరియు అభివృద్ధి చెందుతున్న పథ కాల దృష్ట్యా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయ కులు గోపాల్ రెడ్డి పి సి సీ డెలిగేటు విట్టల్ రెడ్డి కాగ్రెస్ మండల అధ్య క్షులు దర్పల్ గంగాధర్, ఉపాధ్యక్షులు రవి పటేల్, ఎ ఎం సి డైరెక్టర్ సాయిని అశోక్, మాజీ సర్పంచ్ రామరెడ్డి మరియు వీర్రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఎల్.ఓ.సి అందజేత

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండల కేంద్రానికి చెందిన పి.ప్రేమల త్రీవ మైన మోకాలి నొప్పితో బాధపడుతూ చికిత్స కొరకు హైదరబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించగా వైద్య ఖర్చుల కొరకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యా ల సునీల్ కుమార్ నీ సంప్రదించగా ఆయన ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి 1,25,000 లక్షా ఇరవై అయిదు వెయ్యిల రూపాయల ఎల్.ఓ.సి అందించడం జరిగింది.ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ కి బాధిత వ్యక్తి ధన్యవాదాలు తెలిపారు.

# మేను ప్రకారం భోజనం అందించాలి

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. తనిఖీల్లో భాగంగా పాఠశాలలో చదువుతున్న బాలికల విద్యాభివృద్ధిని స్వయంగా పరిశీలించా రు.వార్షిక పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు తెలియ జేశారు.వార్షిక పరీక్షలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాద్యాయులు కృషి చేయాలని సూచించారు. తర్వాత తరగతి గదులను, వంట గదిని,స్టోర్ రూమ్ పరిశీలించి పరిశుభ్రత పాటించాలన్నారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని తెలిపారు.పాఠశాలలో ఉన్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తా నని అన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. బాత్రూంలను శుభ్రం గా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్ వెంట మున్సి పల్ ఏఈ శ్రీకుమార్ హాస్టల్ సిబ్బంది అధికారులు ఉన్నారు.